



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 246 బుధవారం18-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

# సెప్టెంబర్ 28 చలో భద్రాచలం

" 2011లో ఆర్టిఐ సమాచారం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం లంబాడాలు ఆర్టికల్ 342 ప్రకారం ఎస్టీ జాబితాలో కలపలేదు అని తెలిపిందని,ఉమ్మడి అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ లాంటి శాఖల్లో పరిశీలించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచారం తో ఏకీభవించిందని ఆదివాసి 9 తెగల ఐక్య కార్యాచరణ సమితి (జాక్) చైర్మన్ చుంచు రామకృష్ణ అన్నారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలో గల చుంచు రామకృష్ణ స్వనివాస గృహంలో ఆదివాసి 9 తెగల ఐక్య కార్య చరణ సమితి స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1976 నుండి ఏజెన్సీ ప్రాంతం లోని అడవిని నమ్ముకొని బ్రతుకుతున్న మూల ఆదివాసీలమైన మేము చట్టబద్ధతలేని లంబాడాలు ఎస్టీ జాబితాలో చేరడం వలన విద్యా ఉద్యోగ రాజకీయ అవకాశాల పాటు మా సంస్కృతిని 50 సంవత్సరాల నుండి నాశనం చేస్తున్నారని నిప్పులు చేరిగారు"

- లంబాడాలను ఆర్టికల్ 342 ప్రకారం ఎస్టీ జాబితాలో చేర్చలేదని ఆర్టీఐ సమాచారం ద్వారా తెలిపిన కేంద్రప్రభుత్వం అంటూ ఏకరువు పెట్టిన ఆదివాసీ జాక్..
- లంబాడాలు 50 సంవత్సరాల నుండి విద్యా,ఉద్యోగ, రాజకీయ, అవకాశాల తో పాటు సంస్కృతి నాశనం చేస్తున్నారని ఆరోపిస్తున్న ఆదివాసీ జాక్..
- 40 లక్షల జనాభా కలిగిఉన్నాం, 60 నియోజకవర్గల్లో మా ఓట్ బ్యాంక్ ప్రభావితం చేస్తుందని, లంబాడాలు బెదిరింపులకు తెరతీస్తూ బెదిరింపులకు పాల్పడు తున్నారని ఆరోపిస్తున్న ఆదివాసీ జాక్..
- ఆదివాసి 9 తెగల ఐక్య కార్య చరణ సమితి చైర్మన్ చుంచు రామకృష్ణ (డి ఇ)



## జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పి కొట్టాలి

హైదరాబాద్: రజాకార్ల ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ రాజ్యం భారత్ లో కలిసిందని, ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం అని కొనియాడారు. సర్దార్ పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకున్నారని, ఆపరేషన్ పోలో సర్దార్ పటేల్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించారని ప్రశంసించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మమార్గంలోనే నడుస్తామని, జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పి కొట్టాలని రాజ్ నాథ్ సింగ్ సూచించారు.పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్



సిందూర్ లో మన సైనికులు సత్తా చాటారని, పహల్గాంలో మతం పేరు అడిగిమరీ చంపిన వారికి బుద్ధి చెప్పామని అన్నారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చామని, ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని

మిగతా 2లో

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

- 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం
- పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న
- అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం



తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్

మిగతా 2లో

## ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి : నిర్మలా సీతారామన్



ఇప్పటికే అనేక రంగాల్లో జిఎస్టి ప్రయోజనాలు చేకూరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జిఎస్టి స్లాబులను నాలుగు నుంచి రెండుకు తగ్గించామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అన్నింటినీ కలిపి ఒకే పన్ను, నాలుగు స్లాబ్ లుగా తీసుకొచ్చిందే జిఎస్టి అని తెలియజేశారు. 2017 కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేదని, 2017 కు ముందు 65 లక్షల మంది పన్ను చెల్లించే వారని అన్నారు. ఈ 8 ఏళ్లలో పన్ను చెల్లింపు దారులు 1.51 కోట్లకు చేరారని, 2018 లో జిఎస్టి ద్వారా రూ. 7.19 లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని కొనియాడారు. 2025 లో జిఎస్టి ద్వారా రూ. 22.08

మిగతా 2లో



## వారిని జైలుకు పంపండి..

న్యూఢిల్లీ : ఏటా శీతాకాలంలో ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుతోన్న విషయం తెలిసిందే. అదే సమయంలో పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగులబెట్టడం దీనికి ఓ కారణమనే వాదనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీనికి పాల్పడుతున్న కొంతమందిని జైలుకు పంపితేనే మిగతా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టు అవుతుందని వ్యాఖ్యానించింది. ఈ అంశంపై అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ మాట్లాడుతూ పంట వ్యర్థాలను తగలబెట్టకుండా ఉండేందుకు రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు తెలిపారు. అయినప్పటికీ ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల మీదుగా వెళ్లే సమయంలో కాకుండా మిగిలిన సమయాల్లో

మిగతా 2లో

## అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం: పొన్నం ప్రభాకర్



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమం అనేది నీళ్ళు, నిధులు, నియామకాలు, ప్రతేక్య రాష్ట్రం కోసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజల ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాను పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. అనంతరం బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 1948 ఆగస్టు 27న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళు లర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు, తెలంగాణ అమరవీరులకు జోహార్లు అని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిపి అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు



## నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో ఎన్నో దారుణాలు: మోడీ

భోపాల్: నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్రమోడీ గుర్తు చేశారు. బుధవారం మధ్యప్రదేశ్ లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచనదినం నిర్వహిస్తున్నాం " అని మోడీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు.ఆపరేషన్ సిందూర్‌పై

మిగతా 2లో

# జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పి కొట్టాలి

హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు.సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైనిక అమరవీరుల స్తూపానికి, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ, నిజాం పాలనలో రజాకార్ల దుశ్చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసిన చారిత్రాత్మక సందర్భానికి సెప్టెంబర్ 17వ తేదీ ఒక గుర్తుగా నిలుస్తుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క సమర్థ నాయకత్వం కారణంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని ఆయన గుర్తుచేశారు. నిజాం పాలనలో రజాకార్లు పాల్పడిన అకృత్యాలు అసంఖ్యాకమని, వారి ఆగడాలతో విసిగిపోయిన ప్రజలు తిరుగుబాటు చేశారని ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' దేశ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయమని, ఆనాడు నిజాం రాజు ఓటమిని అంగీకరించి సర్దార్ పటేల్ ముందు తలవంచారని ఆయన గుర్తు చేశారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అనేక రాజ్యాలు ఉండటం వల్ల దేశ సమైక్యతకు ఆటంకం ఏర్పడిందని రాజ్‌నాథ్ అభిప్రాయపడ్డారు. అయితే, అఖండ భారత్ నినాదంతో సర్దార్ పటేల్ ముందుకు సాగి సంస్థానాలను విలీనం చేశారని ఆయన కొనియాడారు.

# నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో ఎన్నో దారుణాలు: మోడీ

అణుముప్పులకు నవ భారతం భయపడదని మోడీ అన్నారు. "ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మనబలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదు" అని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్‌తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్టు నాడు కథనాలు వచ్చాయి.తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించారు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోడీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోడీ.. స్వస్థ్ నారీసశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్యసేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. మధ్య ప్రదేశ్ లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ పథకం మహిళలకు గొప్ప వరమని, ఈ పథకం మధ్యప్రదేశ్‌లోని వివిధ వర్గాలకు చాలా ఉపయోగమని, ఈ పథకం వల్ల చేనేత కార్మికులు ఎంతో లబ్ధి పొందుతున్నారన్నారు. పిఎం మిత్ర పార్కుతో రైతులూ పలు విధాలుగా ప్రయోజనం పొందుతున్నారని, ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని మోడీ వివరించారు.
మహిళ సాధికారత కోసమే స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం తీసుకొచ్చామన్నారు. ప్రమాదకరమైన వ్యాధుల నుంచి మహిళలను రక్షించాలన్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని, సర్దార్ వల్లబాయ్ పటేల్ ఎంతో ధైర్యసాహసాలు చూపించి దేశంలో విలీనం చేశారన్నారు. నిజాం అకృత్యాల నుంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించిందన్నారు. దేశాన్ని ఐక్యం చేసేందుకు హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నామని, దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని మోడీ కొనియాడారు.

# అక్రమాస్తుల కేసు..
# చంచల్‌గూడ జైలుకు చేవెళ్ల విద్యుత్ శాఖ ఎడిఇ

**కి 14 రోజుల రిమాండ్, చంచల్‌గూడ జైలుకు తరలింపు**
**అక్రమాస్తులు 200 కోట్లకు పైనే.. రిమాండ్ రిపోర్టులో వెల్లడి**


మన తెలంగాణ/హైదరాబాద్: విద్యుత్తు శాఖ ఎడిఇ అంబేద్కర్ సన్నిహితులు, బినామీల ఇళ్లలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. చేవెళ్ల విద్యుత్తు శాఖ ఎడిఇ రాజేష్ ఇంట్లో ఎసిబి అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. అయితే ఈ సోదాల్లో రాజేష్ ఇంట్లోని బాత్ రూంలో ఇరవై లక్షల రూపాయల నగదును ఎసిబి అధికారులు కనుగొన్నారు. వాటిని సీజ్ చేశారు. నిన్న విద్యుత్తు శాఖ ఎడిఇ అంబేద్కర్ ఇంట్లోనూ, ఆయన కుటుంబసభ్యులు, సన్నిహితులు, బినామీల ఇళ్లలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిం చిన నేపథ్యంలో అనేక అక్రమాస్తులు బయటపడ్డాయి. కోటి రూపాయల నగదు బినామీ ఇంట్లో పట్టుబడింది. దీంతో ఎసిబి అధికారులు మరికొందరు బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు.మణికొండ విద్యుత్ శాఖ ఎడిఇ అధికారి అంబేద్కర్‌ను ఎసిబి అధికారులు నాంపల్లి ఎసిబి కోర్టు జడ్జి ఎదుట హాజరుపర్చారు. అంబేద్కర్‌కు న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధిం చడంతో ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. అంబేద్కర్ ఆయన బంధువుల ఇళ్లలో 15 చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహిం చారు. అంబేద్కర్‌కు హైదరాబాద్‌లో ఆరు ప్లాట్లు, గచ్చిబౌలిలో ఐదంతస్తుల భవనం, వెయ్యిగజాల స్థలం, సూర్యాపేటలో పదెకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. అంబేద్కర్ ఇంట్లో బంగారం, బ్యాంకులో రూ.78 లక్షల ఉన్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అంబేద్కర్‌ను మంగళవారం అరెస్టు చేశారు. బుధవారం ఉదయం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు.
ఎడిఇ అధికారి అంబేద్కర్ రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలను పోలీసులు పొందుపర్చారు. ఎడిఇ అంబేద్కర్ అక్రమాస్తులు 200 కోట్లకు పైగా ఉన్నట్టు గుర్తించినట్లు స్పష్టపర్చారు. అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్ల 2.58 కోట్ల రూపాయల నగదు లభ్యం కావడం ఎసిబి చరిత్రలో ఇంత మొత్తం లో డబ్బు దొరకటం మొదటిసారని పోలీసులు వెల్లడిం చారు. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అంబేద్కర్ కెమికల్ ఫ్యాక్టరీని నెలకొల్పాడని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.



సూర్యాపేటలో అమ్ధర్ కెమి కల్స్‌ను రెండు సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేసి కెమికల్స్ పేరుతో ఇథనాల్ తయారీ చేస్తున్నారు. దీనికి అంబేద్కర్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్నారు. అంబేద్కర్ అధిక పనులు బినామీలతోనే చేయించారు. బినామీలకు కాంట్రాక్టులు పనులు ఇప్పించి పని మొత్తం తానే చూసుకున్నాడు. కొన్ని నెలల క్రితమే అంబేద్కర్ పై విజిలెన్స్ విచారణ కూడా జరిగింది. గతంలో జిహెచ్‌ఎంసిలో ఎఇగా పనిచేసిన అంబేద్కర్ డిస్కంలో పటాన్ చెరు, కెపిహెచ్‌బి, గచ్చిబౌలిలో పనిచేయటంతో అధిక మొత్తంలో అక్రమ ఆస్తులు కూడా అర్జించారని ఆరోపణలున్నాయి. ఐటి కారిడార్‌లో వైరస్ బిల్డిం గ్‌లకు విద్యుత్ కనెక్షన్ల జారి సమయంలో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నట్లు ఫిర్యాదులొచ్చాయి. కనెక్షన్ ఇచ్చేందుకు లోడ్ సరిపోదని సాకు చెబుతూ వారి వద్ద నుంచి కోట్లలో లంచం తీసుకున్నట్టు ఆరోపణలున్నాయి. పలుమార్లు అంబేద్కర్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. వట్టినాగులపల్లిలో వివాదంలో ఉన్న వెంచర్కు కనెక్షన్ ఇవ్వద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్న బేఖాతారూ చేసినట్లు ఫిర్యాదులొచ్చాయి.

# అమెరికా నేతలు అవినీతిపరులు..
# పాక్ మంత్రి షాకింగ్ కామెంట్స్

ఇస్లామాబాద్: ఓ పక్క పాక్ ప్రధాని సెహబాజ్ షరీఫ్ అమెరికా పర్యటనకు రంగం సిద్ధం చేసుకుంటుంటే.. మరోవైపు ఆయన మంత్రివర్గ సభ్యులు మాత్రం అగ్రరాజ్యాన్ని ఇరుకున పడేస్తున్నారు. తాజాగా ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికా నేతలు అవినీతి పరులని, వారు ఇజ్రాయెల్ నుంచి లంచాలు స్వీకరిస్తున్నారని ఆరోపించారు. పాక్‌కు చెందిన జియో టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడుతూ " మేము లంచాలు స్వీకరించామని తీవ్ర అపవాదులు ఎదుర్కొన్నాం. కానీ అమెరికా రాజకీయ నాయకులు ఇజ్రాయెల్ నుంచి బహిరంగంగానే లంచాలు తీసుకున్నారు. అదే నేను లంచం స్వీకరించాల్సి వస్తే%@% ఎక్కడో చాటుగా తీసుకుంటాను. మేము నిందలు మోశాం. కానీ వారు బహిరంగంగానే చేస్తున్నారు" అని అన్నారు. అమెరికా మిలిటరీ అధికారులు, ప్రతినిధుల సభ సభ్యులు, ఉన్నత స్థాయి పాలకులు తాము ఇజ్రాయెల్ నుంచి నిధులు అందుకున్నట్టు అంగీకరించారన్నారు.
మరోవైపు పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్‌దార్ ఏకంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకే షాక్ ఇచ్చారు. భారత్ ఎప్పుడూ మూడోదేశం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించలేదన్నారు. ఆయన అల్ జజీరాతో మాట్లాడుతూ " మూడో పక్షం పాత్ర ఉన్నా మేము ఏమీ అనుకోం. ఇది ద్వైపాక్షిక అంశమే అని భారత్ పేర్కొంది. సరే ఏ చర్చలు జరిగినా ఉగ్రవాదం, వాణిజ్యం, జమ్ముకశ్మీర్‌పై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉంది " అని పేర్కొన్నారు. " మే 10వ



తేదీన సీజ్ ఫైర్ ఆఫర్ వచ్చిన వేళ.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత్ పాక్ చర్చలు తటస్థ వేదికగా జరుగుతాయన్నారు. కానీ జులై 25న దీనిపై నేను మళ్లీ ఆయనను ప్రశ్నించాను. దీనికి రూబియో స్పందిస్తూ భారత్ ద్వైపాక్షిక అంశంగానే దీనిని చూస్తోందని తేల్చి చెప్పింది " అని పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసి మునీర్ త్వరలోనే అమెరికాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో పాక్ మంత్రుల ప్రకటనలు వారిని ఇబ్బందుల్లో పడేసే అవకాశం ఉంది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సర్కార్ సంకల్పం: పిసిసి చీఫ్

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ప్రకాశం హాలులో జరిగిన మహిళా సాధికారత సమావేశానికి మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పరంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి కార్పోరేషన్ల నుంచి కుట్టు మిషన్ల ఇప్పించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.
ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించేందుకు మదర్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.ఇలాంటి సంస్థలను నడిపించడం అంత తేలికైన విషయమేమీ కాదని ఆయన తెలిపారు. హైదరాబాద్ విలీనం రోజున ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టినందుకు అభినందిస్తున్నానని అన్నారు. జనహిత పాదయాత్రలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల, మహిళల కళ్ళలో చూసిన ఆనందం గురించి తాను మాటల్లో చెప్పలేనని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ఆయన చెప్పారు. చదువుకున్న వారి జీవితం కలర్ టీవీ వంటిదని, నిరక్షరాస్యుల జీవితం బ్లాక్ అండ్ వైట్ వంటిదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

కృష్ణా హొటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయపార్టీని ప్రారంభించారు. తన పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్‌పి)ని ఏర్పాటుచేశారు. తాజ్ కృష్ణా హొటల్‌లో నిర్వహించిన సభా కార్యక్రమంలో పలువురు బిసి ప్రముఖుల సమక్షంలో కొత్త రాజకీయ పార్టీ పేరును ప్రకటించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. జెండాపై 'ఆత్మగౌరవం, అధికారం, వాటా' అనే నినాదాన్ని కూడా ముద్రించారు. కాషాయం, ఆకుపచ్చ రంగుల్లో ఉన్న జెండాపై రెండు కంకుల మధ్య కార్మిక చక్రంలో పిడికిలి గుర్తు ఉంది. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టిఆర్‌పి విధి విధానాలు, పార్టీ జెండా ప్రాధాన్యతను సభకు వివరించారు. ఈ సమావేశానికి రిటైర్డ్ డిజిపి, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ(ఎఐబిఎస్పీ) జాతీయ సమన్వయకర్త డాక్టర్ జె.పూర్ణచంద్రరావు, ప్రొఫెసర్ మురళీ మనోహర్, విజిఆర్ నారగోని తదితరులు పాల్గొన్నారు.స్థాపించిన కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావం ఒక సంచలనమని, తమిళనాట పెరియార్ తరహాలో సంచలనాత్మక రాజకీయాలు చేస్తారని రిటైర్డ్ డిజిపి, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ(ఎఐబిఎస్పీ) జాతీయ సమన్వయకర్త డాక్టర్ జె.పూర్ణచంద్రరావు అన్నారు. బుధవారం తాజ్ కృష్ణ హొటల్‌లో తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్‌పి) ఆవిర్భావ సభలో ఆయన పాల్గొన్నారు. టిఆర్‌పి పార్టీ జెండా ఆవిష్కరించి విధి విధానాలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సభకు వివరించారు. ప్రొఫెసర్ మురళీ మనోహర్, విజిఆర్ నారగోనితో పాటు పలువురు ప్రముఖులు పార్టీ ఆవిర్భావ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం, బ్రాహ్మణవాదం, అగ్రకుల ఆధిపత్యాలకు వ్యతిరేకంగా ద్రావిడ కళగాన్ని పెరియార్ ఎనబై ఏళ్ల క్రింత ప్రారంభించారని, దాని నుంచే డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలు పుట్టాయని తెలిపారు. ఈ పార్టీల నేతృత్వంలో బిసిల ఏలుబడిలో తమిళనాడులో పాలన జరుగుతుందన్నారు. అందుకే తమిళనాట ఆపార్టీల నేతృత్వంలో బిసిల ఏలుబడిలో సమర్థవంతమైన పరిపాలన జరుగుతుందన్నారు. బిసిల నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వంలో అన్ని కులాలకు ప్రాతినిధ్యం లభించిందని తెలిపారు. తమిళనాట పెరియార్ సృష్టించిన సంచలనాత్మక రాజకీయాలను తీన్మార్ మల్లన్న తెలంగాణలో తీసుకువస్తారన్న విశ్వాసం తనకెంతో ఉందన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్రంలో స్థితిగతులను మారుస్తుందన్న నమ్మకం ఉందని తెలిపారు. ఏ ఒక్కరినీ తక్కువగా చూడడంలేదని, అదే తెలంగాణ రాష్ట్రాన్ని చూస్తే కేవలం వందకు ఐదుగురు మాత్రమే ఉన్న కులాల వారే పాలకులుగా ఉన్నారని వివరించారు. మనం ఎవ్వరికీ వ్యతిరేకం కాదంటే రాజకీయం నడవదు, 95 శాతం ఉన్న ప్రజానీకం ఏకం కావాల్సిన అవసరం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఒక పార్టీ మరొక పార్టీకి వ్యతిరేకం, ఒకరినొకరు యుద్ధం చేసుకుంటూ సంక్షేమం, అభివృద్ధి పేరుతో రాష్ట్ర సంపదను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. మన దేశానికి అసలైన సమస్య కుల పెత్తందారీతనమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే మనం ఎవరి మీద పోరాటం చేస్తున్నామో అనేది స్పష్టంగా ప్రజలకు చెప్పగలగాలి, చెప్పే ధైర్యం మన తీన్మార్ మల్లన్నకు ఉంది అని ఆయన వెల్లడించారు.

## ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి : నిర్మలా సీతారామన్

లక్షల కోట్ల ఆదాయం వచ్చిందని, ప్రజలపై భారం తగ్గించేందుకే జిఎస్టి తీసుకొచ్చామని అన్నారు.
వెన్న, నెయ్యి, వంటపాత్రలను 12 నుంచి 5 శాతానికి, పప్పులు, చింతపండు, ఉప్పు, హెయిర్ ఆయిల్, షాంపును 18 నుంచి 5 శాతానికి తీసుకొచ్చామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నామని, కారు, ఫ్రిజ్, ఎసిని 28 శాతానికి తీసుకొచ్చామని చెప్పారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టుకున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

## వారిని జైలుకు పంపండి..

పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పారనే కథనే రైతులు మళ్లీమళ్లీ చెప్తున్నారని న్యాయస్థానానికి వెల్లడించారు. దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఫలితం లేదని పేర్కొన్నారు.
ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారులు రైతులకు శిక్ష, జరిమానా విధించాలనే కోణంలో ఎందుకు ఆలోచించట్లేదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారు కాబట్టి వారు ప్రత్యేకమైనవారని, అలా అని పర్యావరణాన్ని పాడు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేం కదా అని ప్రశ్నించింది. కొంతమందిని జైలుకు పంపితేనే మిగతా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టు అవుతుందని తెలిపింది. పర్యావరణాన్ని కాపాడాలనే నిజమైన ఉద్దేశం మీకు ఉంటే ఇటువంటి చర్యలకు ఎందుకు దూరంగా ఉంటారని అధికారులను ప్రశ్నించింది. కొన్ని రాష్ట్రాల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపై న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో శీతాకాలంలో గాలి నాణ్యత దారుణంగా పడిపోతుంది. దీనికి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాల దహనమే ప్రధాన కారణంగా మారుతోంది. దీనిపై కొంతకాలంగా సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోంది.

## హైదరాబాద్‌లో ఐటి దాడుల కలకలం

**బంగారం దుకాణ దారులే లక్ష్యంగా హైదరాబాద్, వరంగల్‌లో ఐటీ సోదాలు**

**వాసవి రియల్ ఎస్టేట్ సంస్థలోనూ ఐటీ సోదాలు**




హైదరాబాద్: హైదరాబాద్ లో ఐటీ దాడులు కలకలం రేపాయి. బంగారం హోల్‌సేల్ వ్యాపారం చేసే బిజినెస్‌మెన్‌లే టార్గెట్‌గా ఐటి దాడులు నిర్వహించారు. బుధవారం ఉదయమే నగరంలోని పలు ప్రాంతాలలో బంగారు వ్యాపారాల ఇండ్లపై ఐటి శాఖ అధికారులు దాడులు చేశారు. బంగారం హోల్‌సేల్ లావాదేవీలపై ఆరాతీశారు. కొనుగోలు అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బంగారం వ్యాపా రంపై దాఖలు చేసిన ఐటీ రిటర్న్ వివరాలు తీసుకున్నారు. గత ఐదేళ్లుగా దాఖలు చేసిన ఐటీ రిటరన్స్ పై పలు అనుమానాలు అధికారులు క్యాప్స్ గోల్డ్ కంపెనీలో సోదాలు నిర్వహించారు. మొత్తం పదిహేను చోట్ల ఈ తనిఖీలను బృందాలుగా విడిపోయి ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆదాయపు పన్ను భారీగా ఎగవేశారన్న ఆరోపణలపై ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలిసింది.హైదరాబాద్, వరంగల్, విజయవాడ ప్రాంతాల్లో ఉన్న క్యాప్స్ గోల్డ్ కంపెనీల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏకకాలంలో పదిహేను ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. భారీగా పన్ను ఎగవేతకు పాల్పడటమే కాకుండా తప్పుడు లెక్కలను చూపుతూ ఆదాయ పన్ను రిటర్న్ దాఖలు చేశారన్న ఆరోపణలపై ఈ సోదాలు చేశారు. బంజారా హిల్స్ లోని క్యాప్స్ గోల్ ప్రధాన కార్యాలయంలో ఐటీ సోదాలలో పెద్ద ఎత్తున ఐటీ చెల్లింపుల్లో అవకతవకులు పాల్పడ్డట్టు అధికారులు గుర్తించారు. బ్లాక్ మార్కెట్ నుంచి బంగారం కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నట్లు ఐటి సంస్థ గుర్తించింది. పెద్ద మొత్తంలో బంగారం బ్లాక్ మార్కెట్లో అమ్ముతు న్నట్లు గుర్తించింది. క్యాప్స్ స్పాట్ పేరుతో బులియన్ ట్రేడింగ్ చేస్తున్న క్యాప్స్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బంగారం, వెండి హోల్ సేల్ మార్కెట్లో క్యాప్స్ గోల్డ్ ది అత్యధిక వాటా. సికింద్రాబాద్‌లోని సోమసుందరం స్ట్రీట్‌లోని క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న ఐటి సోదాలు జరిపింది.క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయంలో ఐటి శాఖకు చెందిన మూడు టీమ్ లు డైరెక్టర్ శ్రీనివాస్ నిర్వహిస్తున్న క్యాప్స్ గోల్డ్ ప్రధాన కార్యాలయంలో సోదాలు చేసింది. గతంలో నోట్ల మార్పిడి సందర్భంలోనూ ఐటీ శాఖ సోదాలు నిర్వహించింది. క్యాప్స్ గోల్డ్ చైర్మన్ చంద్ర పరమేశ్వర్ ఇంట్లో కూడా ఐటి శాఖ సోదాలు నిర్వహించింది. మరోవైపు వాసవి రియల్ ఎస్టేట్ సంస్థపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. వాసవి సంస్థ క్యాప్స్ గోల్డ్ అనుబంధంగా ఉన్నట్లు ఐటి గుర్తించింది. ఈ క్రమంలోనే సోదాలు జరిగాయి. వాసవి సంస్థలో డైరెక్టర్‌గా ఉన్న అభిషేక్, సౌమ్య కంపెనీలపై కూడా ఐటి సిబ్బంది దాడులు నిర్వహించింది. క్యాప్స్ గోల్డ్‌కు కూడా అభిషేక్, సౌమ్య డైరెక్టర్‌గా ఉన్నారు. వాసవికి సంబంధించిన 40 కంపెనీలకు సంబంధించిన దానిపై ఆరా తీస్తున్నారు. వాసవి రియల్ ఎస్టేట్ గ్రూప్స్ పైన ఏకకాలంలో ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ అమరవీరుల సంస్కరణ

తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 17:సెప్టెంబర్ 17న తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకోవాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ అన్నారు బుధవారం సాయంత్రం స్థానిక తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు అనంతరం విశ్వ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో సామాజిక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాల చరిత్రను వక్రీకరించే విధంగా పలు రాజకీయ పార్టీలు వ్యవహరించడం తగదని హితవు పలికారు. భారత ప్రజాస్వామ్యక, విప్లవ పోరాటాలకు తెలంగాణ కార్యక్షేత్రంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, కాముని శ్రీనివాస్, సర్వర్ బేగ్, మాలోత్ శాంతి కుమార్, ఐలేష్, మల్లి బాబు, మాదా సత్యనారాయణ, ఆడెపు వెంకన్న, సంగు నాగేంద్ర పవన్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



## యజ్ఞం మహోత్సవ కార్యక్రమానికి

## ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి వర్యులు





తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 17వనపర్తి పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు. హజరైయ్యారు.అనంతరం వనపర్తి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు గన్నోజు మోహనాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళలకి ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి చేతుల మీదుగా నిర్వహించారు.

కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిగారులి మాట్లాడుతూ... మహిళలు స్వశక్తితో ఎదగాలని కోరుకున్నారు. మాజీ మంత్రిగారి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలస రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ, ఉంగలం తిరుమల్, వనపర్తి పట్టణ బులియన్ మర్చంట్ అధ్యక్షులు బంగారు, అనిల్, కుమార్, ప్రధాన కార్యదర్శి వేణు చారి, ఆలయ కమిటీ అధ్యక్షులు యాదాచారి, సత్యనారాయణ తదితరులు, పాల్గొన్నారు.

### ఆచార్య ఎస్వీ రామారావు సేవలు చిరస్మరణీయం.

### - సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 17 ఆచార్య ఎస్.వి.రామారావు చేసిన తెలుగు సాహిత్య సేవలు చిరస్మరణీయం. ఆచార్యునిగా విమర్శకుడిగా, పరిశోధకుడిగా తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలందించిన ఆచార్య ఎస్వీ రామా రావు గారి ఆకస్మిక మృతి ఎంతో బాధకరం,ఎవరూ పూడ్చలేనిది. శ్రీరంగాపురానికి చెందిన ఎస్.వి.రామారావు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా, తెలుగు శాఖాధిపతిగా, డీన్ గా ఎన్నో సేవలందించారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. వీరి పరిశోధన గ్రంథం సాహిత్య లోకంలో పేరెన్నిక గన్నది. తెలుగు సాహిత్య చరిత్రను రాసి మన ప్రాంతానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారు. ఎన్నో విలువైన గ్రంథాలను రచించి తెలంగాణ ప్రాంతానికి ఎంతో గౌరవాన్ని సంపాదించి పెట్టారు. వారి మరణం సాహితీ లోకానికి తీవ్ర నష్టం. వయసు మీద పడినా లెక్కించకుండా జీవిత పర్యంతం సాహిత్య రచనకు అంకితం చేయడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం. వారి ఆత్మ శాంతించాలని, వారి కుటుంబానికి ధైర్యం కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

## క్రీడలపర్తిగా మారనున్న

## విద్యాపర్తి "వనపర్తి"



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 17వనపర్తి జిల్లా కేంద్రంలో క్రీడా పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్య శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, క్రీడల శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి గారికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే . విద్యాపర్తిగా పేరెన్నిక గన్న వనపర్తి జిల్లా కేంద్రం రానున్న కాలంలో క్రీడలపర్తిగా గుర్తింపు పొందనుందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారులి . స్టేట్ %బాూ+% చైర్మన్ గౌరవ శివసేన రెడ్డి గారు, వనపర్తి శాసనసభ్యులు గౌరవ మేఘారెడ్డి గారి సంయుక్త అభ్యర్థనకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు వనపర్తి జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ చేశారు. పట్టణంలోని శ్రీనివాసపురం శివారు 55వ సర్వేనెంబర్ లోని 25 ఎకరాలలో మొదటి విడత రూ. 57కోట్లతో నిర్మించే క్రీడ పాఠశాల వనపర్తి కీర్తి కిరీటం లో కలికితురాయిగా నిలిచిపోతుందన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలను తాత్కాలికంగా నర్సింగాయపల్లి పీజీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు %మీూ% తెలిపారు. ఈ క్రీడా పాఠశాల మంజూరికి సహకరించిన , ఇంచార్జ్ మంత్రివర్యులు గౌరవ దామోదర రాజనర్సింహ గారికి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి గారికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు

# నేతాజీ సేవా సమితి ఆధ్వర్యం లో

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం




తొలి సమయం మహబూబానాద్ సెప్టెంబర్ 17నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణా విమోచన దినోత్సవం జరిగింది వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు స్వాతంత్ర్యం లభించడం అనేది అనేకమంది వీరమరణాలు, త్యాగాలు, పోరాటాల ఫలితమని తెలిపారు. విమోచన దినోత్సవం సందర్భంగా భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్రను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని, ఆయన కృషి వలననే హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో కలిసిందని అన్నారు.ముఖ్యంగా బైరాన్‌పల్లి ఘటనను ప్రస్తావిస్తూ, రాజాకార్లు బతుకమ్మ పండుగ సందర్భంగా నిరాయుధ గ్రామస్తులపై దాడి చేసి భయంకర మారణహెూమం సృష్టించారని,అన్నారు స్త్రీలు, పిల్లలు, పురుషులు, వృద్ధులు ఎవ్వరినీ వదల్లేదని గుర్తుచేశారు. బైరాన్‌పల్లి వంటి అమానవీయ సంఘటనలు దేశవ్యాప్తంగా సంచలనం రేపగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్‌ను దీటుగా స్పందించి "ఆపరేషన్ పోలో" సైనిక చర్య చేపట్టడం ద్వారా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారని తెలిపారు. ఈ దినోత్సవం మనకు త్యాగం, ధైర్యం, ఐక్యత ఎంత ముఖ్యమో తెలియజేస్తుందని, తెలంగాణ సంస్కృతి ప్రతీక బతుకమ్మ స్త్రీ శక్తిని, ఐక్యతను ప్రతిబింబిస్తుందని గుర్తు చేశారు. ఈ రెండు వారసత్వాలు ౦ బతుకమ్మ పండుగ, విమోచన పోరాటం ౦ మనకు తెలంగాణ ఆత్మను ఎప్పటికీ గుర్తుచేస్తాయని డాక్టర్ నాగరాజు గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఉప కార్యదర్శి కుర్యావుల గంగాధర్ గౌడ్, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్, సామ మంగమ్మ, గర్రెపల్లి నవీన్ పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడికి ఘన సత్కారం..

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,

### ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



తొలి సమయం పాలకుర్తి సెప్టెంబర్ 17 పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి స్వగృహానికి ఆహ్వానించి సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలంలో పార్టీని బలోపేతం చేయడానికి చేసిన కృషి అభినందనీయమైంది. అన్ని వర్గాల నాయకులను సమన్వయం చేస్తూ పార్టీని గెలుపు దిశగా నడిపిస్తున్న తీరు ప్రతి కార్యకర్తకు నమ్మకం కలిగిస్తోంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించడంలో ఆయన నాయకత్వం కీలకమవుతుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాడుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మహేష్ గౌడ్ తపన అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు..

ఈ సందర్భంగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత పార్టీకి కొత్త జోష్ వచ్చింది. కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది. జిల్లా నుండి రాష్ట్రస్థాయి వరకు ఆయన అందరినీ సమానంగా చూసుకుంటూ ముందుకు నడిపిస్తున్న తీరు ప్రశంసనీయం. ముఖ్యంగా కింది స్థాయి కార్యకర్తలకు తగిన గౌరవం ఇస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం విశేషం. ఆయన నాయకత్వం వల్ల తెలంగాణ కాంగ్రెస్ మరింత బలపడుతుందని నమ్మకం ఉంది అని అన్నారు..

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75 జన్మదినోత్సవం



### విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ

### జెండా ఆవిష్కరణ

### బీజేపీ పెద్దవంగర మండల శాఖ అధార్యంలో


తొలి సమయం పెద్ద వంగర సెప్టెంబర్ 16 పెద్ద వంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది దీనిలో ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ పాల్గొని వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి 75 జన్మదినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ ఇలాంటి నాయకులు ఇంకా 75 సంవత్సరాలు పరిపాలించిన దేశం సురక్షితంగా ఉంటుందని అందరి ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు .అనంతరం మన ప్రియతమా నాయకులు విశ్వగురు భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మ దినోత్సవం సందర్భంగా పెద్దవంగర మండల కేంద్రంలో, పెద్దవంగర %జూష్త్రఏ% హెల్త్ సెంటర్, ఉప్పరగూడెం %బజూం% స్కూల్, అవతాపురం యుపిఎస్ స్కూల్ లలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది తరువాత తొర్రూర్ విశ్రాంతి భవనంలో రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది, దీనిలో మాజీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్, %దీజీవీ% మండల అధ్యక్షుడు మెరుగు సందీప్ కుమార్,నాయకులు శంకర్,ప్రసాద్, శ్రీకాంత్,శ్రీను,బాలు, అన్వేష్, సాయి,గణేష్ తదితరులు పాల్గొన్నారు

దిన పత్రిక
తొలి సమయం
గురువారం 18 సెప్టెంబర్ 2025

# సెప్టెంబర్ 28 చలో భద్రాచలం

**" 2011లో ఆర్టిఐ సమాచారం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం లంబాడాలు ఆర్టికల్ 342 ప్రకారం ఎస్టీ జాబితాలో కలపలేదు అని తెలిపిందని,ఉమ్మడి అంద్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ లాంటి శాఖల్లో పరిశీలించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచారం తో ఏకీభవించిందని ఆదివాసి 9 తెగల ఐక్య కార్యాచరణ సమితి (జాక్) చైర్మన్ చుంచు రామకృష్ణ అన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలో గల చుంచు రామకృష్ణ స్వనివాస గృహంలో ఆదివాసి 9 తెగల ఐక్య కార్య చరణ సమితి స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1976 నుండి ఏజెన్సీ ప్రాంతం లోని అడవిని నమ్ముకొని బ్రతుకుతున్న మూల ఆదివాసీలమైన మేము చట్టబద్ధతలేని లంబాడాలు ఎస్టీ జాబితాలో చేరడం వలన విద్యా ఉద్యోగ రాజకీయ అవకాశాల పాటు మా సంస్కృతిని 50 సంవత్సరాల నుండి నాశనం చేస్తున్నారని నిప్పులు చేరిగారు"**






- లంబాడాలను ఆర్టికల్ 342 ప్రకారం ఎస్టీ జాబితాలో చేర్చలేదని ఆర్టీఐ సమాచారం ద్వారా తెలిపిన కేంద్రప్రభుత్వం అంటూ ఏకరువు పెట్టిన ఆదివాసీ జాక్..
- -లంబాడాలు 50 సంవత్సరాల నుండి విద్యా,ఉద్యోగ, రాజకీయ, అవకాశాల తో పాటు సంస్కృతి నాశనం చేస్తున్నారని ఆరోపిస్తున్న ఆదివాసీ జాక్..
- 40 లక్షల జనాభా కలిగిఉన్నాం, 60 నియోజకవర్గల్లో మా ఓట్ బ్యాంక్ ప్రభావితం చేస్తుందని, లంబాడాలు బెదిరింపులకు తెరతీస్తూ బెదిరింపులకు పాల్పడు తున్నారని ఆరోపిస్తున్న ఆదివాసీ జాక్..
- ఆదివాసి 9 తెగల ఐక్య కార్య చరణ సమితి చైర్మన్ చుంచు రామకృష్ణ (డి ఇ)



**తొలి సమయం డిస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 17:** సెప్టెంబర్ 28,2025 ఆదివాసి 9 తెగల ఐక్య కార్యాచరణ సమితి స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో చలో భద్రాచలం పోస్టర్ ను ఆవిష్కరించారు.. సుప్రీం కోర్టులో ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించడం కోసం భద్రాచలంలో జరగబోయే బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుండి ఆదివాసీలు లక్షలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆదివాసీ జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ పిలుపునిచ్చారు సందర్భంగా కాయ పోరాటం ద్వారా సుప్రీం కోర్టులో కేసు వేసిన ఆదివాసి ప్రజాప్రతినిధులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబు రావును హేళన చేస్తూ బెదిరిస్తున్నా అన్నారు. జనాభా సంఖ్య 40 లక్షలు ఉన్నదంటూ.. ఓట్ బ్యాంక్ ద్వారా బ్లాక్మెయిల్ పాల్పడుతున్నారని ఆరోపించారు లంబాడాలు వ్యాపారస్తులని, మార్వాడీలకు వీళ్లకు అనువంశిక లక్షణాల్లో సారూప్యత ఉండబట్టే , నాయక్ పవార్, చౌ హన్, రాథోడ్ పేర్లు పెట్టుకున్నారు అనేది గమనించాలి అన్నారు. సుప్రీంకోర్టులో వీళ్ళ బండారం బయటపెట్టే డాక్యుమెంట్లను తీసుకొని పోకుండా ఆదివాసి ప్రజా ప్రతినిధులను మేనేజ్ చెయ్యాలి అనే బలమైన ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొలితరం ఆదివాసి ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారాని, రెండవ తరం వాళ్ళం కూడా దాదాపు దగ్గర పడ్డామని, లంబాడాలను జాబితా నుండి తొలగించడానికి అంతిమయుద్ధంగా ఇది మాకు మోకా అన్నారు.రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, న్యాయస్థానాలపై గౌరవం ఉంటే తంబాడాలు ఆధారాలను చూపెట్టాలి అన్నారు, ఐరానా పడుతూ బెదిరించడం దేనికని ప్రశ్నించారు, దేశంలో ఎక్కడ క్రైమ్ జరిగినా, ఆర్థిక అరాచకం జరిగినా, ఏసీబీ దాడుల్లో దొరికేది మొత్తం లంబాడాలే అన్నారు, మీరు చూపెడుతున్న జనాభా సంఖ్య మొత్తంగా అక్రమము అశాస్త్రీయము అన్నారు. లంబాడాలు మొత్తం ఆదివాసీలతో పాటు, దళిత బహుజన మైనారిటీ సమాజం యొక్క ఉమ్మడి సమస్యగా తయారు అయ్యారన్నారు, ఆదివాసీలకు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న దన్నారు. నిజాం బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమంలో ఆదివాసీల త్యాగాలే స్ఫూర్తిదాయకం అన్నారు.జల్ జంగిల్ జమీన్ ట్యాగ్ లైన్ తో కొమరంబీమ్ చరిత్ర దేదీప్యం అన్నారు. ఏజెన్సీకి లంబాడాలకు సంబంధమే లేదు అని దొంగసర్టిఫికెట్స్ తో అటెండర్ స్థాయి అంగన్వాడి నరుసు టీచర్ ఉద్యోగాలను కూడా ఆదివాశీలకు దక్కకుండ ఎగిరేసుకొని పోతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జాక్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ మెట్ల పాపయ్య రిటైర్డ్( డి ఇ ) లీగల్ కమిటీ చైర్మన్ జేజె రాంబాబు ఫైనాన్స్ కమిటీ చైర్మన్ తెల్లం వెంకటేశ్వర్ లు పొలిటికల్ కమిటీ చైర్మన్ పోడియం బాలరాజు. ప్రచార కమిటీ చైర్మన్ కరేం దౌలాట్ రావు, ప్రచారకమిటీ చైర్మెన్ మై పతి అరుణ్ కుమార్ సోషల్ మీడియా చైర్మన్ సుమన్ దుబకట్ల ఆర్టిఐ డేటా బేతు వెంకటేశ్వర్లు, ఆదివాసీ మహిళా శక్తి చైర్మెన్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు జంగు బాయి ఉపాసకులు రెచ్చకోట మహారాజ్ పాంద్రం జాలిష్ రావు మహారాజ్ తదితరులుపాల్గొన్నారు

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి అని సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఆది.







తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 17. మత భావోద్వేగాలు రెచ్చగొట్టి రాజకీయ లాభాలు పొందెందుకు బీజేపీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే కుట్ర.

. బీజేపీ "విమోచన దినోత్సవం" పేరుతో ప్రజలను మోసం చేస్తోంది.స్వాతంత్ర ఉద్యమానికీ,రైతాంగ పోరాటానికీ ఆ పార్టీకి సంబంధమే లేదు.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా చిన్నంబావి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించిన నేతలు.. గూడెం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ముగింపు సందర్భంగా సిపిఎం జెండాను చిన్నంబావి మండల కార్యదర్శి ఎం.వెంకటేష్ ఆవిష్కరణ.బి. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటస్వామి,మహేష్,రాజు, సిఐటియు నాయకులు శ్రీరాములు,సురేష్,వెంకటేష్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.బి

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి




తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 17 శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందిఇటి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్ సింగల్ విండ్ డైరెక్టర్ శ్రీనివాసులు ఉపాధ్యక్షులు వెంకటేష్ సాగర్ మండల మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం.గంగాధర్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సోప్పురి రమేష్ మండల ఎస్టి సెల్ నాయకులు రఘు జానంపేట ఇమ్రాన్ బాలరాజు శీను శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరంగాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారుర్ఫూర్తితో సామాజిక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాల చరిత్రను వక్రీకరించే విధంగా పలు రాజకీయ పార్టీలు వ్యవహరించడం తగదని హితవు పలికారు. భారత ప్రజాస్వామ్యక, విప్లవ పోరాటాలకు తెలంగాణ కార్యక్షేత్రంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, కాముని శ్రీనివాస్, సర్వర్ బేగ్, మాలోత్ శాంతి కుమార్, ఐలేష్, మల్లి బాబు, మాదా సత్యనారాయణ, ఆడెపు వెంకన్న, సంగు నాగేంద్ర పవన్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 17తొర్రురు మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన మంకలా యకయ్య ఇటీవల మృతిచెందగా ఈరోజు వారి ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది..వెంకటాపురం గ్రామంలో నలమస వెంకటయ్య ఇటీవల మృతిచెందగా ఈరోజు వారి ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడసానుభూతి తెలిపిన ఝాన్సి రాజేందర్ రెడ్డి ఝాన్సి రాజేందర్ రెడ్డి వెంట.. పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, తదితరులు, ఉన్నారు..

## దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 17 శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 75 కొబ్బరికాయలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది తర్వాత ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో 20 యూనిట్లు రక్తదానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు డి నారాయణ గారు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్యులు రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు గారు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ రాఘవేంద్ర గౌడ్ మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ నాయుడు యువమోర్చా అధ్యక్షుడు నరేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి ఏళ్ళస్వామి యాదవ్ మండల కార్యదర్శి రాము మండల కోశాధికారి కుమారి రాముడు భూత్ అధ్యక్షులు రాజేష్ శివయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ, ప్రవేట్, పాఠశాల ల్లో సెల్ఫోన్ వాడకం నిషేదించాలి హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్



మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 17 ప్రభుత్వ ప్రవేట్ పాఠశాల ల్లో ని. టీచర్స్ సెల్ఫోన్ వాడకాన్ని నిషేధించాలని, సెల్ ఫోన్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గదిలో పెట్టి క్లాస్ రూమ్స్ కు వెళ్లాలని. ఉమెన్ రైట్స్ టీం సభ్యులతో కలిసి ఉమెన్ రైట్స్ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో కు వినతి పత్రం ఇచ్చారు ఉపాధ్యాయులు మార్గదర్శకత్వంగా ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు పాటిస్తారని సెల్ఫోన్ వాడటం వల్ల పిల్లలు దానికి ఎట్రాక్ట్ అవుతున్నారని అన్నారు మహబూబాబాద్ జిల్లా అమలు చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలువాలని అన్నారు అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోను కోరారు ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు ఎడ్యుకేషనల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ బద్దె వీరభద్రం, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు రాజేష్, తెలుగు టీచర్ తదితరులు పాల్గొన్నారు,

## నిరుద్యోగులకు శుభవార్త.. ఆర్టిసిలో 1,743 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్: ఆర్టిసిలో 1,743 డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో 1000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులున్నాయి. ఈ పోస్టుల భర్తీకి అక్టోబర్ 8 నుంచి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. డ్రైవర్, శ్రామిక్ పోస్టులకు 18 నుంచి 30 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఈడబ్లుస్ కేటగిరి వారికి 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్‌మెన్ కు 3 ఏళ్లు వయోపరిమితి సడలింపు ఉంటుందని బోర్డు తెలిపింది. స్కిల్ టెస్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. డ్రైవర్ పోస్టులకు ఎస్ఎస్‌సి లేదా సమాన వైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి, శ్రామిక్ పోస్టులకు ఐటిఐ ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు. ఈ పోస్టుల భర్తీకి సంబంధించిన పూర్తి వివరాలకు పోలీస్ నియామక మండలి అధికారిక వెబ్ సైట్ ని tgprb.in సంప్రదించవచ్చని పోలీసు నియామక మండలి పేర్కొంది.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
గురువారం 18 సెప్టెంబర్ 2025

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 17 మండల అధ్యక్షుడు నలవో తుల విష్ణువర్ధన్ నాయుడు ముఖ్యఅతిథి జిల్లా ఉపాధ్యక్షుడు ఏ రాఘవేందర్ గౌడ్ హాజరయ్యారు ప్రజా కార్ల కాలంలో దేశము మొత్తం స్వతంత్రం వచ్చినా కానీ ఒక హైదరాబాద్ సంస్థానానికి మాత్రం పూర్తి స్వతంత్రం లభించలేదు అలాంటప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు వారిపై యుద్ధం ప్రారంభించి తెలంగాణ నుండి పారిపోయేలా చేశాడు అప్పుడే తెలంగాణకు నిజ మైన స్వాతంత్రం లభించింది అందుకనే సెప్టెంబర్ 17వ తేదీ నాడు తెలంగాణ విభజన దినోత్సవం గా జరుపుకుంటున్నాం ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాములు యాదవ్ నరేష్ యాదవ్ రాజు ఎల్ల స్వామి రాము రాముడు రాజేష్ మధు శివయ్య వెంకటేష్ రఘు తదితరులు పాల్గొనడం జరిగింది

## ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా జెండా ఆవిష్కరణపెద్ద వంగర పోలీస్ స్టేషన్ ఎస్సై క్రాంతి కిరణ్



తొలి సమయం పెద్ద వంగర సెప్టెంబర్ 17పెద్ద వంగర స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై మాట్లాడుతూ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ ఫిర్యాదుల పట్ల మర్యాదగా మెలగాలని పరిశుభ్రత పాటించాలని తెలిపారు

భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ.. హైదరాబాద్ సంస్థానం మాత్రం మరో 13 నెలల పాటు నిజాం నిరంకుశత్వ పాలనలో మగ్గింది. చివరికి 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వ 'ఆపరేషన్ పోలో' సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది. దీంతో సెప్టెంబర్ 17ను విమోచన దినంగా పేర్కొంటారు. అయితే, బీఆర్ఎస్ ప్రభుత్వం దీన్ని విలీన దినోత్సవంగా, కాంగ్రెస్ ప్రభుత్వం 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా' పేర్కొన్నాయి.

## ఘనంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం



తొలి సమయం మహబూబాబాద్, సెప్టెంబర్ 17 :మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఈ రోజు (బుధవారం) ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు సందేశం అందించారు.

ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన, మహబూబాబాద్ జిల్లా స్వాతంత్ర్య సమరంలోనూ, నిజాం నిరంకుశ పాలన వ్యతిరేక పోరాటంలోనూ ఈ ప్రాంతం పోషించిన కీలక పాత్రను స్మరించారు. తెలంగాణ సాయుధ పోరాటం సమయంలో మహబూబాబాద్ రైతాంగం, కూలీలు సాగించిన భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.స్వామి రామానంద తీర్థ, సర్దార్ జమలాపురం కేశవరావు, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం వంటి విప్లవ వీరుల త్యాగస్ఫూర్తిని గుర్తుచేసి, దాశరథి, బొమ్మకంటి సత్యనారాయణ, మహమ్మద్ రజబ్ అలీ వంటి మహనీయులు ప్రజాస్వామ్య స్థాపనకు చేసిన కృషిని వివరించారు.

ప్రజా పాలనలో పారదర్శకతను పెంచి, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపొందించి, స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన రాంపురం గ్రామ ప్రజలు




తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 17 పెబ్బేరు మండలంలోని రాంపుర%శీ% గ్రామంలో రాచరిక పాలన నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలన దశగా ఎంతోమంది ఆనాటి రాచరిక పాలన పతనం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విరోచితంగా పోరాడి భారతదేశంలో తెలంగాణ ప్రాంతాన్ని అంతర్భాగమైన ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహదేవుడు ఈశ్వర్ రెడ్డి భగవంతు, గోకారి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వైద్యరంగం లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలని బర్తీ చేయాలి

**సీజనల్ వ్యాధులను నివారించి, వైద్యశిబిరం ఏర్పాటు చేయాలి**

**ప్రైవేట్ హాస్పిటల్ దోపిడీని అరికట్టాలి**

**ఇల్లందు లో ఒక మెడికల్ కాలేజ ని ఏర్పాటు చేయాలి**

**ముకుందాపురం లో నూతన ప్రాధమిక వైద్య కేంద్రం ను ఏర్పాటు చేయాలి**

**ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన**

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 17.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో వైద్య రంగంలోఉన్న సమస్య లని






వెంటనే పరిష్కారం చేయాలనీ కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు

ఆందోళన నిర్వహించడం జరిగింది.ఈ ఆందోళన కార్యక్రమం కి ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్)కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చింత నరసింహారావు అధ్యక్షత వహించగా పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి లు పర్సిక రవి, నోముల భానుచందర్ లు మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా లో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, పార్మాసిస్ట్ ఉద్యోగాలని వెంటనే భర్తీ చేయాలనీ, సీజనల్ వ్యాధులను నివారించాలని, ప్రైవేట్ హాస్పిటల్ దోపిడీ ని నివారించాలని, గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని , ముకుందాపురం లో నూతన పి హెచ్ సి ని ఏర్పాటు చేయాలనీ, ఇల్లందు లో వంద పడకల ఆసుపత్రి ని వెంటనే పూర్తి చేయాలనీ, ఇల్లందు కు ఒక మెడికల్ కాలేజీ ని నిర్మించాలని అన్నారు. అనంతరం సమస్యల తో కూడిన వినతిపత్రం ను జిల్లా సూపరిడెంట్ గారికి ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ప్రగతిశీల యువజన సంఘం కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి మోతిలాల్, రావూరి ఉపేందర్, తాటి రమేష్ బానోత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**యజ్ఞంలో పాల్గొన్న స్వర్ణకారులు.**

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 17.ఇల్లెందు అర్బన్ సెప్టెంబర్17() బులియన్ మర్చంట్, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పట్టణంలోని రాందేవ్ బాబ ఆలయం లో స్వర్ణకార కుటుంబ సభ్యులు యజ్ఞం నిర్వహించారు.మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం



నిర్వహించి,సాయంత్రం పట్టణం పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు.ఈసందర్భంగా విశ్వకర్మ గొప్పతనాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం లో తేలుకుంట్ల శ్రీనివాస్, బొజ్జ కృష్ణ, అద్దంకి రవికుమార్, అనిల్ గోయల్, కాలూరి నవీన్, ఆకారపు ప్రవీణ్, ఇమ్రాన్, తేలుకుంట్ల రమేష్, కాలూరి హరీష్, జక్కోజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత ప్రధాని, నరేంద్ర మోడీ,ఉక్కుమని షి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు

**ఎంపీపీ ఎస్ కళాసి బస్తీ.**

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 17.ఎం పి పి ఎస్ కళాస్ బస్తి స్కూల్ పాఠశాల యందు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు జరుపుకుంటూ మరియు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధన గుర్తుగా హైదరాబాద్ సంస్థాన్ లోని తెలంగాణ ప్రాంతం స్వతంత్ర భారత్ దేశంలో విలీనం/ విమోచన /ప్రజాపాలన దినోత్సవ వేడుకలు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బి జె వై ఎం మరియు బి జె పి కార్యకర్తలు విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్/ పెన్సిల్స్ ఇచ్చి



కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో . బిజెపి పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి. బీజేవైఎం నాయకుడు నరసింహారెడ్డి. బిజెపి మండల అధ్యక్షులు బట్టు రమేష్. బిజెపి నాయకులు జనరల్ సెక్రెటరీ రేవల్ల నాగరాజు జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిళా మోర్చా పెద్ద బోయిన సునీత సీనియర్ నాయకులు మిరియాల వెంకన్న జనరల్ సెక్రెటరీ శివకుమార్ కండెల్వాల్ జిల్లాసోషల్ మీడియా కన్వీనర్ రజత్ కోరి టేకులపల్లి బిజెపి నాయకులు పుణ్యానాయక్ గంగా నాయక్ ఇతరులు పాల్గొన్నారు.

# నిజాం రాచరికం నుండి విముక్తి

**తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యత దినోత్సవం-**

**మాజీ ఎమ్మెల్యే %ు% బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్**

**శ్రీమతి హరిప్రియ నాయక్.**

తొలి సమయం, ఇల్లందు సెప్టెంబర్, 17.
సెప్టెంబర్ 17 తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఇల్లందు మాజీ శాసనసభ్యులు %ు% బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి భానోత్ హరిప్రియ నాయక్.

ఇల్లందు పట్టణ మరియు మండల భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం నందు ఇల్లందు పట్టణ మరియు మండల పార్టీ నాయకులు మరియు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి సెప్టెంబర్ 17 తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ శాసనసభ్యులు %ు% బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ. సెప్టెంబర్ 17 నిజాం నిరంకుశత్వ, రాచరిక పరిపాలనకు తెరపడిన రోజు అని మాజీ ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్ అన్నారు.రెండు శతాబ్దాలుగా వంశపారపర్యంగా హైదరాబాద్ సంస్థానాన్ని ఏలి తెలంగాణ ప్రజానీకాన్ని కట్టు బానిసలుగా చేసిన నిజాం నిరంకుశత్వానికి ప్రజలు చరమగీతం పాడిన చారిత్రాత్మక రోజు అని గుర్తు చేశారు. ఆకృత్యాలు దౌర్జన్యాలు అడుగడుగున అణచివేతలు ఇది నాటి నిజాం పాలకుల నైజం అని దీన్ని ప్రశ్నించి తిరుగుబాట్లు సాయుధ



పోరాటాలు అనేక అనేక ఉద్యమాల్లో వేలాది మంది యోధులు ప్రాణాలను బలంగా పెట్టి చివరకు భారత సైన్యం రంగప్రవేశంతో ఆనాటి ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి సహాయ సహకారాలతో ఆ యొక్క ఉద్యమం విజయపథం వైపు పయనించి భారతదేశం మొత్తానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధిస్తే తెలంగాణ ప్రజానీకానికి మాత్రం స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన రోజు సెప్టెంబర్ 17, 1948 అని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గుర్తు చేసుకున్నారు. భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రాంత విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఎన్నో వేల మంది తమ ప్రాణాలు కోల్పోయారని, తెలంగాణ స్వేచ్ఛ వాయువుల కోసం అమరులైన అమరులను స్మరించుకున్నారు. ఆనాడు నైజాం నవాబు రజాకారుల పాలన మరియు రజాకాల ఆకృత్యాలను గురించి పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని గుర్తు చేసుకున్నారు. భారత సేనల దాటికి తట్టుకోలేక ఆనాటి నైజాం నవాబు ఉస్మాన్ అలీ ఖాన్ లొంగిపోతున్నట్టు ప్రకటించి తెలంగాణ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని, అటువంటి తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఎంతో అభివృద్ధి సాధించి ప్రజలకు శ్రీరామరక్షలాంటి పాలనను అందిస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు నాటి నిజాం పరిపాలన తపించేలా ప్రశ్నిస్తే దాడులు, అడిగితే అరెస్టులు, నిలదీస్తే నిర్బంధాలు చేస్తూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం పరిపాలనను గుర్తుకు తెస్తుందని ఆనాడు నిజాం పరిపాలనలో రైతులు ఏ విధంగా అయితే ఇబ్బందులు పడ్డారో అదే విధంగా నేడు రైతన్నలు అరి గోసలు పడుతున్నారని, ఎద్దేవా చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా పోలీసులతో పరిపాలన చేపిస్తూ నిజాం ప్రభుత్వాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లో కనీసం ప్రశ్నించే హక్కు కూడా లేదు అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, 11వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను,తెలంగాణ ఉద్యమ నాయకులు లకావత్ దేవిలాల్ నాయక్,ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, 6 వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారద,13 వార్డ్ మాజీ కౌన్సిలర్ కడకంచి పద్మ, 24 వార్డు మాజీ కౌన్సిలర్ వాంగుడోత్ తార, ఎ ఎం సి మాజీ వైస్ చైర్మన్ బరావత్ లాల్ సింగ్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, కడగళ్ల నారాయణమ్మ, పిఎసిఎస్ చైర్మన్ బండారి శీను, ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం,మాజీ కోషన్స్ సభ్యులు ఎస్.కె గాజీ, సోషల్ మీడియా విభాగ%ు% యువజన నాయకులు గిన్నారపు రాజేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మాటికి విలీన దినోత్సవమే..

**ఇంకా ఏ పేరు పెట్టినా మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని విస్మరించడమే.**

**దేవరకొండ శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు.**

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 17. , ఇల్లందు: సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విలీనదినోత్సవం గా జరపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ అన్నారు . బుధవారం ఇల్లందు పట్టణం లోని పాత బస్టాండ్ ఏరియాలో మనుబోతుల కొమరయ్య విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విట్టల్ రావు భవనం నందు జరిగిన సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య మాట్లాడుతూ తెలంగాణవిలీన దినం కాకుండా ఇంకా ఏ పేరు పెట్టిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని విస్మరించటమే అవుతుందని,రాచరికం రద్దుకై జరిగిన ప్రజా పోరాటానికి మతం, కులం రంగు రుద్దుద్దన్నారు నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ ప్రభువుల అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మాతృ భాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి, విముక్తి కోసం మట్టి మనుషులు చేసిన తిరుగు బాటు ధిక్కార స్వరం. బాంచన్ దొర కాల్మొక్త అన్న వెట్టి మనిషి దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో



అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమ న్నారు . హైదరాబాద్ సంస్థాన రాజు జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు దాదాపు 90 శాతందొరలు నిజాం నవాబుకు గులాములుగా దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపులు చేయడం, బతుకమ్మలు ఆడించడం , మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్ముఖ్లు హిందువులు ముస్లిములు ఉన్నారు. అదే విధంగా నిజాం రాజు అరాచకాలకు నిరుపేదలైన మధ్యతరగతి ముస్లింలు, హిందువులు లక్షలాది మంది పట్టణాలలో కూలి నాలి చేసుకుంటూ ఉండేవారు. గ్రామాలలో సెంట్ భూమి కూడా లేని వ్యవసాయ కూలీలుగా పాలేరుగా అనేక చేతువృత్తులు చేసుకుంటు పంచర్ షాపులలో లారీలలో క్లీనర్లుగా మెకానికల్ గా భాంచంద్ దొర అంటూ బానిస బ్రతుకులు బతుకుతున్న ఆ బ్రతుకుల్ని చూసి కమ్యూనిస్టు నాయకులు కళ్ళు ఎర్ర చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతోఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పేద రైతాంగం జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముస్లింలు హిందువులు కలిసి పోరాటం కుల, మతాలకు పూలమడం త్యాగాలను చరిత్రను అవమానపర్చడమే. అవుతుందని భూమి కోసం, భుక్తి కోసం, దాస్య విముక్తి కోసం చేసిన పోరాటంలో అణగారిన ముస్లిమైనా, హిందులైన నా అన్నదమ్ములే. అణిచివేసే ఫ్యూడల్ ప్రభువును మెడలు వంచి తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేసిన ఘనత కమ్యూనిస్టులదే నని హిందూవైనా, ముస్లిమైనా వారి వర్గం, వర్గస్వభావమొక్కటే. ఇటువంటి మహోజ్వల పోరాట చరిత్రకు మతం రంగు పులమడానికి ఆనాటి పోరాటంలో ఇసుమంత పాత్ర లేని ఆర్ఎస్ఎస్ గానీ, ఈనాటి బిజెపి గానీ తమ మత ఉన్మాదంతో ఓట్ల రాజకీయాల నేపథ్యంలో ఆర్ఎస్ఎస్, దాని ప్రతినిధి అయిన బిజెపిలు నేడు మతాలు, కులాలతో సంబంధం లేకుండా అందరూ ఒక్కట్కె తమ భూమిని తాము కాపాడుకోవడానికి వెట్టి చాకిరి నుండి విముక్తి కావడానికి చేసిన మహత్తర పోరాటానికి మతం రంగు పులమడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ మండల కార్యదర్శి బాస శ్రీనివాస్, బొబ్బిశెట్టి సత్యనారాయణ,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్ , ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు గుగులోతు కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ, ఉడుత ఐలయ్య, వడ్ల శ్రీనివాస్, బొల్లి కొమరయ్య, బాసపాక రవి, తడికల శ్రీలక్ష్మి, గుడిపల్లి భాస్కర్, కావేటి అజయ్ కుమార్, సదానందం తదితరులు పాల్గొన్నారు

దిన పత్రిక
తొలి సమయం
గురువారం 18 సెప్టెంబర్ 2025

# ముల్తానీ మట్టితో సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలు!



**ముల్తానీ మట్టి అనేది ప్రత్యేక సుగుణాలు గల ఓ రకమైన మట్టి పదార్థం. దీన్ని ఇంగ్లిష్ లో ఫుల్లర్స్ ఎర్త్ అని సంబోధిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా సౌందర్యం కోసం వినియోగించే ఎన్నో ఉత్పత్తుల్లో దీని భాగస్వామ్యం ఉంది. పారిశ్రామిక, మరెన్నో అవసరాలకూ దీన్ని వినియోగిస్తారు. ఈ మట్టితో ఉన్న ప్రయోజనాలేంటన్నది తెలుసుకుందాం...**

### ఈ మట్టిలో ఏమున్నాయి...?

హైడ్రస్ అల్యూమినియం సిలికేట్స్ (మినరల్స్) ఉంటాయి. వీటిలో మోంట్ మోరిల్లోనైట్, కాలినైట్, అట్టాపుల్గైట్, కాల్సైట్, డోలమైట్, క్వార్ట్జ్, క్యాల్షియం బెంటోనైట్, మెగ్నీషియం క్లోరైడ్ మొదలైనవి కూడా ఉన్నాయి. ప్రపంచంలో అమెరికా, జపాన్, మెక్సికో దేశాల్లో దాదాపు 90 శాతం ముల్తానీ మట్టి తయారవుతోంది. చర్మ రక్షణ ఉత్పత్తిగా దీనికి పేరు. దీనిలో ఉండే మెగ్నీషియం క్లోరైడ్ తో మొటిమలు తగ్గిపోతాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా లభించే ముల్తానీ మట్టి రకాలన్నీ ఒకే కాంపౌండ్లతో ఉండవు. కొన్నిటిలో వేర్వేరు కాంపౌండ్లు ఉంటాయి. అయిన ప్పటికీ మొత్తం మీద ఈ మట్టిని సౌందర్య కోసం వినియోగించడ ం ఎక్కువగానే ఆచరణలో ఉంది. మన దేశం లో ఎక్కువ శాతం ఫేస్ ప్యాక్ ఉత్పత్తుల్లో ఇది తప్పకుండా ఉంటుంది. శిరోజాల సౌందర్యానికీ ఇది ఉపయోపడుతుంది. ముల్తానీ మట్టి వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు వుండవు.

### ఉపయోగాలు...

సాధారణంగా ముల్తానీ మట్టిని ప్యాక్ లా వేసుకున్నప్పుడు బాగా గట్టిపడుతుంది. దీనిలో ఉన్న కాంపౌండ్లు చర్మంపైన ఉన్న మృత కణాలను పట్టేసుకుంటాయి. అలాగే, చర్మంలోపల ఉన్న నూనె, సెబమ్ ను సైతం తొలగిస్తాయి. ముల్తానీ మట్టిలో ఉన్న గుణాలతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మం నిగారింపు, తెల్లగా మారేందుకు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ ను తొలగించేందుకు ఇది ఉపయోపడుతుంది. చర్మంపైన మలినాలను కూడా తొలగించేస్తుంది. చర్మంపై ర్యాషెస్ ను కూడా తగ్గించే గుణాలున్నాయి.

### మెడపై నల్లగా ఉంటే...?

ముల్తానీ మట్టికి చర్మాన్ని పూర్తిగా శుద్ధి చేసే శక్తి ఉంది. చర్మంపై ఉన్న మురికిని శుభ్రంగా వదిలించేస్తుంది. దీంతో ముల్తానీ మట్టిని రోజ్ వాటర్, గంధంచెక్క పొడితో కలిపి మెత్తటి పేస్ట్ లా చేసుకుని మెడపై ప్యాక్ లా వేసుకుంటే నల్లదనం తగ్గిపోతుంది. వారానికోసారి ఇలా చేస్తే చాలు.

### నల్లమచ్చలు, మచ్చలు

దీనిలో ఉన్న మినరల్స్ చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తొలగించడంలో ఉపయోగపడతాయి. ఇందుకోసం ఇంట్లోనే ముల్తానీ మట్టితో ఫేస్ ప్యాక్ వేసుకోవాల్సి ఉంటుంది. ముల్తానీ మట్టి, పెరుగు, పొదీనా పొడి లేదా ఆకులు అవసరమవుతాయి. ముందుగా ముల్తానీ మట్టి, పెరుగు సమాన భాగాలను తీసుకుని పేస్ట్ లా కలుపుకోవాలి. 30 నిమిషాల తర్వాత పొదీనా కూడా ఒక భాగం తీసుకుని వీటితో కలిపేసుకోవాలి. దీన్ని నల్లమచ్చలున్న చోట ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ప్రతీ రోజూ వేసుకోతగిన ఈ ప్యాక్ తో కొన్ని రోజుల్లో మార్పు కనిపిస్తుంది. ఇంకా ముల్తానీ మట్టిని, ఆలివ్ ఆయిల్, క్యారట్ గుజ్జును సమాన భాగాలుగా తీసుకుని ముఖంపై ప్యాక్ లా వేసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి.

### మొటిమలు

చాలా మంది యువతీ, యువకుల్లో కనిపించే సమస్య ఇది. మొటిమలను ముల్తానీ మట్టి తగ్గించడంతోపాటు మళ్లీ మళ్లీ తరచుగా రాకుండా నివారించగలదు. చర్మంలోని నూనె పదార్థాలను తీసివేస్తుంది. మొటిమలను, బ్లెమిషెస్ ను నియంత్రిస్తుంది. వేపాకుల పేస్ట్ ఒక చెంచాడు, రెండు చెంచాల ముల్తానీ మట్టి, చిటికెడు కర్పూరం, రోజ్ వాటర్ ను కలిపి పేస్ట్ లా కలుపుకోవాలి. దీన్ని మొటిమలపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు. వారానికోసారి వేసుకుంటే సరిపోతుంది.

### జిడ్డు చర్మం గల వారు

జిడ్డు చర్మం గల వారికి తరచుగా మొటిమలు వస్తుంటాయి. అందుకే జిడ్డు చర్మం గల వారు ముల్తానీ మట్టి రెండు చెంచాలు, ఒక చెంచాడు టమాటా జ్యూస్, పావు చెంచా నిమ్మరసం, ఒక చెంచా తేనె అన్నీ కలిపి ముఖంపై ప్యాక్ లా వేసుకుని 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి.

కమలా లేదా నారింజ పండ్ల తొక్కల పొడి, ముల్తాని మట్టిని సమాన భాగాలుగా తీసుకుని రోజ్ వాటర్ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖంపై అప్లయ్ చేసుకుని ఆరిపోయిన తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల అధికంగా ఉన్న నూనె తొలగిపోయి చర్మంపై మొటిమలు రాకుండా ఉంటాయని ఢిల్లీకి చెందిన చర్మ వ్యాధుల నిపుణురాలు డాక్టర్ దీపాలి భరద్వాజ్ చెబుతున్నారు.

### పాలిపోయిన చర్మానికి

ఎండకు పాలిపోయిన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకురావడంలో ముల్తానీ మట్టి మంచిగా పనిచేస్తుంది. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, చెంచాన్నర కొబ్బరి నీరు, చెంచా పావు పంచదార కలిపి ముఖం, మెడపై రాసుకుని 20 నిమిషాల తర్వాత బాగా ఎండినట్టు అనిపిస్తే తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకోవాలి. ముల్తానీ మట్టిని, ఏదైనా సహజ నూనెతో కలిపి ప్యాక్ లా కూడా వేసుకోవచ్చు. ఎండలోకి వెళితే ముఖంతోపాటు పలు ఇతర భాగాల్లోనూ చర్మం పాలిపోతుంది.



అందుకోసం ఇదే మిశ్రమాన్ని శరీరమంతా ప్యాక్ లా వేసుకుని అరగంట తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. వారానికోసారి ఈ విధానం కొనసాగించొచ్చు. ఎండదెబ్బ ప్రభావం బాగా ఉన్న చోట దీన్ని ప్యాక్ లా వేసుకుంటే ఉపశమనంగా ఉంటుంది. చర్మానికి కొత్త శక్తి కూడా వస్తుంది. బాగా వేడిగా ఉన్నప్పుడు ముల్తానీ మట్టిని నీటితో కిలపి శరీరమంతటికీ రాసుకుని కొం సమయం తర్వాత స్నానంచేస్తే ఉపశమనన్ఙగా ఉంటందన.

### సాగిపోయే చర్మానికి

వయసు మీద పడుతున్న కొద్దీ చర్మం సాగిపోయే గుణం పెరుగుతుంది. ముడతలు పడతాయి. అటువంటి వారు ముల్తానీ మట్టి సాయం తీసుకోవచ్చు. నేటి రోజుల్లో బాగా ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, నిద్ర తక్కువ కావడం వల్ల మధ్య వయసులోనూ చర్మం సాగుదల కనిపిస్తోంది. ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టి అంతే మొత్తం పెరుగుతో కలుపుకోవాలి. పెరుగు లేకపోతే నీరు వాడుకోవచ్చు. ఓ గుడ్డును తీసుకుని అందులోని ద్రవాన్ని ఈ మిశ్రమంతో కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపిన తర్వాత ముఖం, ముడతలు కనిపించే చోట ప్యాక్ లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే సరిపోతుంది.

### మృత చర్మం తొలగింపునకు

చర్మంలోని మృత కణాలను తొలగించడంలో ముల్తానీ మట్టికి మంచి పేరుంది. చర్మంలోని పొరల్లో ఉన్న మృత కణాలను ఇది తొలగిస్తుంది. దీంతో చర్మం గాలిని పీల్చుకోగలుగుతుంది. ముల్తానీ మట్టిని తేనె, బాదం లేదా జీడిపప్పు కలిపి మిక్సర్ లో పేస్ట్ లా చేసుకోవాలి. దీంతో ముఖాన్ని రుద్దుకుంటే మృత కణాలు, మురికి, నూనె, వైట్, బ్లాక్ హెడ్స్ అన్నీ పోతాయి.

### చర్మం ప్రకాశవంతంగా మారేందుకు

చర్మం నిగారింపునకు ముల్తానీ మట్టి మంచి పరిష్కారం. రెండు మూడు చెంచాల ముల్తానీ మట్టి, ఒక స్పూను పెరుగు, ఒక స్పూను కీరదోస, రెండు చెంచాల శనగ పిండి, పాలు అన్నీ కలిపి ఆ మిశ్రమాన్ని ముఖం, మెడపై రాసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడిగేసుకుంటే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది.

### నల్లమచ్చలు

కళ్ల కింద నల్లటి వలయాలు, మెడపై, ముఖంపై నల్లమచ్చలు కొందరిలో కనిపిస్తుంటాయి. అటువంటి వారు ఒక ఆలుగడ్డ కోరులో సగం తీసుకుని దానికి తాజా నిమ్మరసం, ముల్తానిమట్టి, ఒకస్పూను తాజా వెన్న కలిపిన మిశ్రమాన్ని కళ్లు మూసుకుని చుట్టూ కళ్లపై ప్యాక్ లా వేసుకోవాలి. అరగంట తర్వాత కడిగేసుకోవాలి.

చర్మం తాజాదనంతో నిగారింపు సంతరించుకోవాలంటే అందుకు... ఆరెంజ్ తొక్కల పొడి, మంచి గంధం పొడి, ముల్తాని మట్టి, వీటికి శనగపిండి, తులసి ఆకుల పొడిని కలిపి పేస్ట్ లా చేసుకుని ముఖంపై ప్యాక్ వేసుకోవాలి. 20 నుంచి 30 నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మం తాజాదనంతో మెరిసిపోతుంది.

అలాగే చర్మంలోని మృత కణాలు, మురికి వదిలిపోవాలంటే నిమ్మరసం, పంచదార, సగ్గుబియ్యం, ఒక టీ స్పూను ముల్తానీ మట్టిని తీసుకోవాలి. ముందు సగ్గుబియ్యాన్ని, నిమ్మరసంతో కలిపి ఓ పాత్రలో ఉంచి పొయ్యి పైన తక్కువ మంటపై ముద్ద అయ్యే వరకు ఉంచి దింపేయాలి. చల్లబడిన తర్వాత దానికి పంచదార, ముల్తాని మట్టి చేర్చి బాగా కలుపుకోవాలి. ముఖంపై కళ్ల భాగం మినహా మిగిలిన ప్రాంతంలో దీన్ని రాసుకోవాలి.

# వ్యాయామం తరువాత... చేయాలిలా!

**కొందరు వ్యాయామం పూర్తవడం ఆలస్యం... హడావుడిగా ఇతర పనుల్లో నిమగ్నమవుతారు. అలా చేయడం సరికాదంటారు ఫిట్‌నెస్ నిపుణులు.**

వ్యాయామం చేసే సమయంలో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. చెమట రూపంలో ఎక్కువ మొత్తంలో నీరు బయటకు వెళ్తుంది. శరీరం మళ్లీ మామూలు స్థితికి రావాలంటే... వ్యాయామం తరువాత దాహం తీరేలా నీళ్లు తాగాలి. అప్పుడే డీహైడ్రేషన్ సమస్య ఎదురుకాదు.

తీవ్రంగా కసరత్తు చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం, జీవక్రియల రేటు పెరుగుతాయి. శరీరంపై ఒత్తిడి సైతం అధికమవుతుంది. వీటన్నింటినీ అదుపులో ఉంచాలంటే... వ్యాయామం తరువాత కొన్ని నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలి. కాసేపటి తరువాత చురుగ్గా మారిపోతారు.

వ్యాయామం చేసిన వెంటనే స్నానం చేయడం మంచిది. స్వేద రంధ్రాలు మామూలు స్థితికి చేరుకుంటాయి. రోజంతా తాజాగా, ఉత్సాహంగా ఉంటారు. చెమట పట్టిన దుస్తులు ఎక్కువ సేపు ధరించడం వల్ల చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని మరవకండి.

ఓ గంట, గంటన్నరసేపు వ్యాయామాలు చేశాక... ఇంటికి వచ్చేయడం కాదు. శరీరాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేయాలి. ఒక్కో శరీర భాగాన్ని ముప్ఫై సెకన్ల పాటు స్ట్రెచ్ చేయడం వల్ల కండరాలు సాధారణ స్థితికి చేరుకుంటాయి.



అలసిన శరీరానికి శక్తి కావాలంటే... ఏదో ఒకటి తప్పకుండా తినాలి. దీన్ని పోస్ట్ వర్కవుట్ మీల్ అంటారు. గుడ్డు తెల్లసొన, రెండు ఇడ్లీ... ఇలా ఏవో ఒకటి తీసుకోవడం అవసరం. ముఖంపై చెమట ప్రభావం పడకుండా ఉండాలంటే... చర్మానికి కొద్దిగా గులాబీనీరు రాసుకోవాలి. అవసరం అనుకుంటే... తలస్నానం చేయడం మంచిది.



**వేసవిలో మేకప్ అంటే కాస్త అసౌకర్యంగానే అనిపిస్తుంది. కానీ ఈ కాలంలో వేడుకలు చాలానే ఉంటాయి. అందుకే సహజ అందానికి మేకప్ తోడవ్వడం తప్పనిసరే. అయితే చెమట, ఉక్కబోత వంటివాటివల్ల వేసుకున్న మేకప్ తొందరగా చెదిరిపోకూడదంటే... కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**

# చెమటకు చెదరకుండా...

క్లెన్సర్: మేకప్ వేసుకోవడానికి ముందు నాణ్యమైన క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. క్లెన్సర్ అందుబాటులో లేనప్పుడు పచ్చిపాలల్లో కాస్త సెనగపిండి కలిపి ముఖానికి రాసుకుని శుభ్రం చేసుకోవచ్చు.

జిడ్డు లేకుండా: కొందరి చర్మం బాగా జిడ్డుగారుతుంది. అలాంటివారు ముందు ఆయిల్ ఫ్రీ ప్రైమర్‌ని రాసుకోవాలి. దీనిలో ఫేస్ ప్రైమర్, ఐ ప్రైమర్ అని విడివిడిగా ఉంటాయి. దేనికి దాన్నే వాడుకోవాలి. ఎస్‌పీఎఫ్ లేని ఫౌండేషన్‌ను ఈ కాలంలో వాడుకోవడం మేలు. లేదంటే వేసవి ఉక్కబోతకు ముఖం అంతా తెల్లగా ప్యాచ్‌లుగా కనిపిస్తుంది.

ఈ కాలంలో మేకప్ ఎంత తక్కువ ఉంటే అంత మంచిదనే ప్రాథమిక నియమాన్ని తప్పకుండా పాటించాలి. కళ్లకు: దీనికి ప్రైమర్ వేశాక కాస్త జిడ్డుగా అనిపిస్తుంటే మ్యాటీ పౌడర్ అద్దాలి. ఇలా చేయడం వల్ల మేకప్ చాలా తాజాగా కనిపిస్తుంది. వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, షాడో, మస్కారా, అండర్ ఐ కన్సీలర్‌లు వాడటం వల్ల ఐ మేకప్ ఎండకు కరగకుండా ఉంటుంది.

పెదాలు: ఈ కాలంలో పెదాలకు లిప్‌స్టిక్ వేసుకోకపోవడమే మంచిది. ఒకవేళ తప్పదనుకుంటే ముందుగా పెదాలకు స్క్రబ్ చేసుకోవాలి. తరువాత లిప్‌బామ్ రాసుకోవాలి. అదయ్యాక పెన్సిల్‌తో లిప్‌లైన్ గీసుకుని లిప్‌గ్లాస్ వాడటం మేలు. తప్పదనుకుంటే గులాబీ, పీచ్, కోరల్ రంగులు ఎంచుకోవచ్చు. సన్‌స్క్రీన్‌లోషన్: మేకప్ వేసుకునే ముందు... అంటే కనీసం గంట ముందు సన్‌స్క్రీన్‌లోషన్ వాడాలి. సన్‌స్క్రీన్ వాడాలనకునేవారు ఫౌండేషన్ క్రీమ్‌తో కలిపి రాసుకోవాలి. జిడ్డు చర్మం కలవారు మేకప్ వేసుకునేందుకు కొన్ని నిమిషాల ముందు... కాస్త సన్‌స్క్రీన్ పట్టించుకుంటే చాలు.



# చేద్దాం సహజ సీరమ్

**జుట్టు ఆరోగ్యంగా, చిక్కుల్లేకుండా ఉండాలంటే... నిపుణులు సీరమ్ సూచిస్తారు. కానీ అలాంటి సీరమ్‌ను ఇంట్లో సహజ పదార్థాలతో తయారు చేసుకోవచ్చు. ఎలాగంటే...**



కాఫీ తేనెతో: నాలుగు పెద్ద చెంచాల కాఫీపొడిని ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో రెండు పెద్ద చెంచాల తేనె, నాలుగు పెద్ద చెంచాల వేడినీరు పోసి బాగా కలపాలి. జుట్టును తడిచేసుకుని ఈ మిశ్రమాన్ని పట్టించాలి. ఇరవై నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి. కాఫీ జుట్టును దృఢంగా మారుస్తుంది. రంగు కూడా ఇస్తుంది. తేనె మెరిసేలా చేసి, జుట్టును తేమగా ఉంచుతుంది.

కలబంద, కొబ్బరినూనెతో: అరకప్పు కొబ్బరినూనెలో గుప్పెడు గోరింటాకు వేసి పొయ్యిమీద పెట్టాలి. నూనె మరిగి, రంగు మారాక తీసేయాలి. తరువాత వడకట్టి, చల్లారనివ్వాలి. అందులో నాలుగు పెద్ద చెంచాల కలబంద గుజ్జు, మూడు పెద్ద చెంచాల జోజోబా నూనె, నాలుగైదు చుక్కల చొప్పున విటమిన్ ఈ నూనె, లావెండర్ నూనె కలపాలి. సీరమ్ సిద్ధమైనట్లే. దీన్ని సీసాలోకి తీసుకుని భద్రపరచుకోవాలి. తలస్నానం చేశాక దీన్ని చాలా కొద్దిగా రాసుకుంటే చాలు.



సోయానూనెతో: రెండు పెద్ద చెంచాల చొప్పున సోయా నూనె, కొబ్బరినూనె, ఆలివ్‌నూనె, జోజోబానూనె తీసుకోవాలి. అన్నింటినీ కలిపి సీసాలోకి తీసుకోవాలి. గోరువెచ్చగా చేసుకుని తలకు రాసి, మర్దన చేయాలి. ఇరవైనిమిషాలయ్యాక కడిగేయాలి. జుట్టు పట్టులా మెరుస్తుంది.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101